జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 15-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 339 పేజీలు: 4 వెల: రూ.7


# సిక్కోల్‌లో..
# దొంగలు పడ్డారు














- * రూరల్ స్టేషన్ పరిధిలో వరుస చోరీలు
- * తాళం వేసిన ఇళ్లే టార్గెట్
- * ఇళ్లు విడిచి బయట వెళ్లేందుకు హడలిపోతున్న శివారు ప్రజలు
- * ప్రధాన రహదారుల్లో పనిచేయని సీసీ కెమెరాలు
- * దొంగలను గుర్తించడంలో పోలీసులు విఫలమంటూ విమర్శలు

**శ్రీకాకుళం క్రైం, మే 14 (వార్త):** శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. ఒంటరి, తాళం వేసిన ఇళ్లనే దొంగలు లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. తాళాలు పగులగొట్టి మరీ దొరికినకాడికి దోచుకుపోతున్నారు. వారం రోజుల వ్యవధిలో ప్రశాంతినగర్ కాలనీ, రాజీవ్‌నగర్, మహాలక్ష్మినగర్, రాగోలు తదితర ప్రాంతాల్లో ఇటీవల చోరీ జరిగాయి. లక్ష్మీనగర్‌లో ఒకేరోజు మూడు ప్రాంతాలను కొల్లగొట్టారు. ఆయా ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించగా, దొంగలు తమ ముఖాలు కనిపించకుండా జాగ్రత్తలు పడుతున్నారు. ప్రశాంతి నగర్ కాలనీ లో మంగళవారం రాత్రి తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. బీఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికాం అధికారిగా పని చేస్తున్న బొడ్డపాటి వెంకట కోటేశ్వర చౌదరి తన కుటుంబంతో కలిసి ప్రశాంతి నగర్ కాలనీ లో గత రెండేళ్లుగా నివాసముంటున్నాడు. శుక్రవారం ఇంటికి తాళం వేసి విజయవాడకు వెళ్లాడు. బుధవారం ఉదయం తమ నివాసానికి చేరుకునేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా ఆరమర తలుపులు తెరిచి ఉండడం, వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడం గమనించి చోరీ జరిగిందని గుర్తించారు. దీంతో శ్రీకాకుళం రూరల్ పోలీసులకు సమాచారం అందజేశారు. 44 గ్రాములు బంగారు, 400గ్రాముల వెండి ఆభరణాలు, పోయినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే మహాలక్ష్మినగర్‌లో అజంతా గార్డెన్స్‌లోనూ తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. సీమెన్‌గా పనిచేస్తున్న అర్థాల గురుమూర్తి కుటుంబంతో కలిసి మహాలక్ష్మీనగర్‌లోని అజంతా గార్డెన్స్లో నివాసముం టున్నాడు. మంగళవారం ఇంటికి తాళం వేసి పలాస మండలం అక్కుపల్లి వద్ద గల వంకులూరులో తన మేనకోడలి వివాహానికి వెళ్లిపోయారు. శనివారం ఉదయం తమ నివాసానికి చేరుకునేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉండడం, వస్తువు లన్నీ చిందరవందర గా పడి ఉండడం గమనించి చోరీ జరిగిందని గుర్తించారు. తొమ్మిది తులాల బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు పోయినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా మరికొన్ని ఘటనలు సైతం శ్రీకాకుళం రూరల్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి.



## సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా?

నగరంలోని ప్రధాన రహదారుల్లో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిలో చాలా వరకూ కెమెరాలు పనిచేయడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. వాటి నిర్వహణ అంతంత మాత్రంగానే ఉన్నాయని, మేట్రిక్స్ కెమెరాలు సర్వర్ డౌన్ అయ్యాయని, వాటిని పర్యవేక్షించే నాథుడే లేడని కొందరు పోలీసులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. దొంగతనాలు జరిగినపుడు పోలీసులు ఆయా ఇళ్లు, షాపుల వద్ద ఉన్న సీసీ కెమెరాలపై ఆధారపడాల్సివస్తోందని కొందరు పేర్కొంటున్నారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సాంకేతికతకు పెద్దపీట వేస్తున్న దృష్ట్యా, నగరంలోని సీసీ కెమెరాలు పని విధానంపై పర్యవేక్షించాలని కొందరు చెబుతున్నారు.

## నిద్దరోడుతున్న నిఘా

రాత్రివేళ నిఘా పెట్టాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశాలు ఇస్తున్నప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదు. కేవలం నగరం పరిధిలోనే వాహనాలు తిరుగుతూ, రూరల్ ప్రాంత పరిధిలో నిఘా పెట్టకపోవడంతో దొంగలకు మంచి అవకాశంగా మారిందని శివారు ప్రాంత ప్రజలు చెబుతున్నారు. శ్రీకాకుళం రూరల్ పరిధి ప్రస్తుతం పెరగడం, ఇళ్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. పోలీసులు తమ ద్విచక్రవాహనాలపై బీట్‌కు వెళ్లి, ఆయా ప్రాంతాల్లో సంతకాలు సేకరించి ఇళ్లకు తిరుగుముఖం పడుతున్నారని కొందరు విమర్శిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో ప్రజలు ఆధ్యాత్మిక క్షేత్రాలకు, శుభకార్యాలకు వెళుతుంటారు. రూరల్ పరిధిలో వరుస చోరీలు జరుగుతుండడంతో శివారు ప్రాంత ప్రజలు హడలిపోతున్నారు. ఇళ్లను విడిచి వేరే ప్రాంతాలకు వెళ్లేందుకు సాహసించడం లేదు.

# ఇసుక దొంగలపై..
# రెవెన్యూ కొరడా

- * జూలు విదిల్చిన కొత్తూరు తహశీల్దార్
- * అక్రమంగా ఇసుక తవ్వుతున్న నాలుగు టిప్పర్లు, రెండు జేసీబీలు సీజ్
- * పోలీసులకు అప్పగించిన వాహనాలు
- * టీడీపీలో రెండు వర్గాల మధ్య భగ్గుమంటున్న ఇసుక వివాదం



లోపలి పేజీల్లో..

## బలరాంపురంలో మెరైన్ సీఐ పల్లెనిద్ర




**గార/శ్రీకాకుళం క్రైం, మే 14 (వార్త):** కళింగపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ బి.ప్రసాద్ రావు మంగళవారం గార మండలం బలరాంపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మత్స్యకారులకు వేటకు వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. వేట సమయంలో ఎటువంటి ఇబ్బంది కలిగిన కోస్ట్ గార్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 1554 ఫోన్ చేయాలని సూచించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు, బోట్లు కనిపించినా, మానవ అక్రమ రవాణా, ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలు డ్రగ్స్ రవాణా ఇటువంటి కార్యకలాపాలు జరిగినా వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.



# ఇసుక దొంగలపై..

# రెవెన్యూ కొరడా

* 'జాతీయ వార్త' కథనానికి స్పందన
* జూలు విదిల్చిన కొత్తూరు తహశీల్దార్
* అక్రమంగా ఇసుక తవ్వుతున్న నాలుగు టిప్పర్లు, రెండు జేసీబీలు సీజ్
* పోలీసులకు అప్పగించిన వాహనాలు
* టీడీపీలో రెండు వర్గాల మధ్య భగ్గుమంటున్న ఇసుక వివాదం



సీజింగ్ వాహనాలను అప్పగింత రశీదు

తే. 14-05-2025 ది ఉదయం 11:00 గం. ల సమయంలో ...

① ప్రొక్లైను HITACHI 200
② ప్రొక్లైను HITACHI 200
③ 14 టైర్ల లారీ నెం - AP39U9629
④ 12 టైర్ల టిప్పర్ - AP39WC5555
⑤ 12 టైర్ల టిప్పర్ నెం - AP39WC3338
⑥ 10 టైర్ల టిప్పర్ నెం - AP39Y1495

VRO
Somarajapuram



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
www.jatheeyavaartha.com
10 May 2025 - Page 1

...యే అధికార పార్టీ నేతలే..

...పరలో ఇసుక దోపిడి
...లైన అధికార పార్టీ నాయకుల
...మతులకు మించి తవ్వకాలు
...డని రెవెన్యూ, మైనింగ్ అధికారులు
...రాడంతో ఆందోళనలో వంశధార
...ంత ప్రజలు

ఇసుక దొంగలు!

కొత్తూరు/శ్రీకాకుళం, మే 9 (వార్త): కొత్తూరు మండలంలోని ఆకులతంపర గ్రామంలోని వంశధార నదీతీరంలో దొంగలు ఇసుకను పట్టపగలే దోచేస్తున్నారు. యంత్రాలతో అనుమతులకు మించి తవ్వేస్తూ లారీలతో ఒడిశా, విజయనగరం, విశాఖపట్నం తరలించేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన నేతలే ఈ దందాను దర్జాగా చేస్తూ కాసులు కూడబెట్టుకుంటున్నారు. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులైతే ఎమ్మెల్యేల పేరు చెప్పుకొని మరీ ఈ దందా సాగిస్తున్నారు. పట్టపగలే ఇసుకను దోచేస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులకు వాటాలు వెళుతుండడంతో కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. వంశధార నదిలో ఆకులతంపర వద్ద జేసీబీలు, పదుల సంఖ్యలో టిప్పర్లు, లారీలు నిత్యం కనిపిస్తున్నాయి. గతంలో ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అడ్డుకున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఇసుక





కొత్తూరు, మే 14 (వార్త): కొత్తూరు మండలంలోని ఆకులతంపర గ్రామ సమీపంలోని వంశధార నదీతీరంలో పగలు రాత్రి తేడా లేకుండా ఇసుకను కొందరు టీడీపీకి చెందిన నేతలు యంత్రాలు పెట్టి మరీ తవ్వేస్తున్నారు. ఇసుకను లారీల్లో ఒడిశాతో పాటు విజయనగరం, విశాఖపట్నం తరలించేస్తూ కాసులు చేసుకుంటున్నారు. దీనిపై 'జాతీయ వార్త'లో 'ఇసుక దొంగలు' పేరిట ప్రచురితమైన కథనం ఇసుకను దోచేస్తున్న వారిని హడలెత్తించింది. రెవెన్యూ, పోలీసు, మైన్స్ అధికారులు ఈ కథనానికి స్పందించారు. కొత్తూరు తహశీల్దార్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కె.బాలకృష్ణ సంబంధిత సిబ్బందితో పాటు ఆకులతంపర వీఆర్వోకు ఇచ్చిన ఆదేశాల మేరకు వారంతా బుధవారం వంశధార నదిలో ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతానికి వెళ్లారు. అప్పటికే పెద్ద ఎత్తున లారీల్లో జేసీబీలతో ఇసుకను తరలిస్తుండడాన్ని గమనించారు. అయితే కొందరు అధికార పార్టీకి చెందిన నేతల హస్తం దీని వెనుక ఉండడంతో వారు కూడా బిక్కుబిక్కుమంటూనే ఇసుక తవ్వకం జరిగే ప్రాంతానికి వెళ్లారు. ఏవిధంగా తవ్వకాలు జరుగుతున్నాయన్న దాన్ని తమ సెల్‌ఫోన్లలో బంధించారు. ఇసుక తవ్వుతున్న రెండు జేసీబీలు, నాలుగు టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసి వాటిని పోలీసులకు అప్పగించారు. విషయం తెలుసుకున్న కొందరు టీడీపీ నేతల అనుచరులు వాహనాలు సీజ్ చేస్తే ఏమవుతుంది, విడిపించుకోలేమా ఏంటి? అంటూ దురుసుగా ప్రవర్తించారు. అక్కడున్న సిబ్బందితో పాటు మీడియాపై రుసరుసలాడారు. తమ వెనుక ఎవరున్నారో తెలుసా అని గదమాయించినట్టు తెలిసింది. అయితే ఆకులతంపరలో ఇసుక అక్రమ తవ్వకాలపై టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ సైతం గతంలో పోలీసులు, రెవెన్యూ, మైన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయనే స్వయంగా పలు వాహనాలను పట్టుకుని పోలీసులకు సైతం అప్పగించిన విషయం తెలిసిందే. కలమటకు వ్యతిరేకంగా ఉన్న మరో వర్గం ఇసుక దోపిడీకి పాల్పడుతోంది. ఈ ఇసుక తవ్వకం టీడీపీలోని రెండు వర్గాలు, ఇద్దరు నేతల మధ్య భగ్గుమంటోందన్న ఆ పార్టీకి చెందిన వారే బహిరంగంగా విమర్శిస్తున్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** రైల్వే స్టేషన్ పరిధిలో ఇచ్ఛాపురం-సుర్ల రోడ్డు ల మధ్య ఎగువ లైనులో గుర్తుతెలియని రైలు ప్రమాదం లో గుర్తు తెలియని 55-60 సంవత్సరాలు వయస్సు కలిగిన పురుషుని మృతదేహం లభించింది. మృతుడు ఆరెంజ్ రంగు టీ షర్టు, ఆకుపచ్చ రంగు కలిగిన లుంగీ ధరించి ఉన్నాడు.

మృతుడు చేతి కర్ర ఒక సంచి కలిగి ఉన్నాడు. మృతుని గురించి ఎటువంటి వివరాలు తెలిసిన యెడల పలాస జి ఆర్ పి ఎస్ హెడ్ కానిస్టేబుల్ డి హరినాథ్ 8985021143 గారిని సంప్రదించాలని కోరారు.

ఈ కేసును ఎస్ఐ షరీఫ్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# భూ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**-తీరప్రాంత తహసీల్దార్లకు సీఆర్‌జడ్‌పై అవగాహన ఉండాలి**

**- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, మే 14(వార్త):** రెవెన్యూ, భూ సమస్యలపై తహసీల్దార్లు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తహసీల్దార్లను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి రెవెన్యూ భూ సమస్యలు, ఎలినేషన్స్, మ్యుటేషన్లపైన పై జిల్లా అధికారులు, తహసీల్దార్లుతో జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులకు సంబంధించి రెవెన్యూ భూ సమస్యలపై తహసీల్దార్లు దృష్టి సారించాలని ఆదేశించారు. అన్నింటిని సరిచూసుకొని రెవెన్యూ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. జడ్పీ సీఈవో ఎల్ఎన్‌వి శ్రీధర్‌రాజ మాట్లాడుతూ డిఎల్‌డిఓ కార్యాలయంనకు రెండు ఎకరాలు అవసరం అవుతుందని చెప్పగా, ఆర్డీఓ సాయి ప్రత్యూష మాట్లాడుతూ కలెక్టరేట్ నుంచి ప్రతిపాదనలు రావలసి ఉందని చెప్పారు. టెక్కలి డివిజన్ లో డిఎల్డీఓ కార్యాలయంనకు ప్రభుత్వ భూమి అందుబాటులో లేదని, దేవదాయ శాఖకు సంబంధించిన భూములు ఉన్నట్లు ఆర్డీఓ కృష్ణమూర్తి వివరించారు. పలాస డివిజన్‌కు సంబంధించి భూముల పై ఆర్డీఓ వెంకటేష్ కలెక్టర్ కు తెలిపారు. మందసలో సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ భూమి ఆక్రమణకు గురైనదని, ఆ భూమిని తిరిగి అప్పగించాలని సెరీకల్చర్ ఎడి రాజేంద్ర ప్రసాద్ కలెక్టర్ కు తెలిపారు. ఈ విషయం పునరావృతం కారాదని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. సీడ్స్ ఉత్పత్తికి జిల్లా కేంద్రంలో ఒక ఎకరా ప్రభుత్వ భూమి అవసరం అవుతుందని ఎడి చెప్పగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేదని రూరల్‌లో ఇచ్చేందుకు ఆర్డీఓ సాయి ప్రత్యూషను ఆదేశించారు. రెవెన్యూ సమస్యలు ఏ ఒక్కటి పెండింగులో ఉంచరాదన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి జిల్లాలో వివిధ మండలాల్లో భూ సమస్యలు ఉన్నట్లు పిడి బి.శాంతిశ్రీ చెప్పగా అంగన్వాడీ భవనాలు, సిడిపిఓ కార్యాలయాలకు తహసీల్దార్లు భూములను గుర్తించి సంబంధించి ఆర్డీఓద్వారా కలెక్టరేట్ కు ప్రతిపాదనలు పంపాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లా అధికారులు అవసరమైన రెవెన్యూ భూములపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు కూడా సమాచారం ఇవ్వాలని చెప్పారు. శ్రీకాకుళంనకు అందుబాటులో ఉన్న మండలాల్లో భూ కేటాయింపులు చేసి ఉపయోగంలో లేని భూములను గుర్తించాలని తహసిల్దార్లను ఆదేశించారు.

తీరప్రాంత తహసీల్దార్లు సిఆర్జెడ్ రూల్స్ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, ఏ ప్రాంతం వరకు శాశ్వత నిర్మాణాలు ఉండాలి, తాత్కాలిక నిర్మాణాలు ఎక్కడ ఉండాలనే అవగాహన కలిగి ఉండాలని, అటవీ చట్టాలపైన అవ గాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం ఇవ్వకూడదని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించి ఆయా మండలాల్లో ఉన్న భూ సమస్యలను సంబంధిత తహసీల్దార్లుతో మాట్లాడి భూ సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. భూములు గుర్తించకపోతే తక్షణమే గుర్తించి సంబంధిత శాఖాధికారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## జవాన్ మురళినాయక్‌కు వైసీపీ ఘన నివాళి

**శ్రీకాకుళం, మే 14(వార్త):** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ మురళి నాయక్ స్మరణార్థంగా శ్రీకాకుళంలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మురళి నాయక్ త్యాగం దేశానికి గర్వకారణమని, ఈ ధైర్యసాహసాలు యూత్‌కు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంధవరపు సూరిబాబు, గేదెల పురుషోత్తం, మార్పు పృథ్వి, కామేశ్వరి, రాజాపు అప్పన్న, రౌతు శంకరరావు, చింతు రామారావు, అంబటి శ్రీనివాసరావు, గొండు రఘురాం, పాన్నాడ రుషి, ఎన్ని ధనుంజయరావు, ఎం.ఎ. బెగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు యూనిఫాం పంపిణీ



**సరుబుజ్జిలి, మే 14(వార్త):** ఆశావర్కర్లుకు ప్రతి సంవత్సరం ఒకసారి రెండు యూనిఫాం చీరలు ప్రభుత్వం అందిస్తుంది. ఈ క్రమం లో బుధవారం డాక్టర్ ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఆశావర్కర్లుకు రెండు యూనిఫాం చీరలు అందించి, వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో మోహన్‌రావు, లక్ష్మి పాల్గొన్నారు.

# మజ్జిగ చలివేంద్ర సేవలో జేసీఐ సన్ రైజర్స్




**శ్రీకాకుళం, మే 14(వార్త):** గత పదిహేను రోజుల నుంచి మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నామని, మరొక అరవై రోజులు ప్రజల దాహార్తిని తీరుస్తామని, జేసీఐ సన్ రైజర్స్ అధ్యక్షులు సింగూరు. ప్రవీణ్ కుమార్ బుధవారం అన్నారు. వేసవితో బాటసారులు, రిక్షా కార్మికులు, ఆటో చోదకులు, ప్రయాణికులు, దిన కూలీలు ఇబ్బందిపడుతున్నారని, వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిక పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని, ద్రవరూపంలో ఉన్న ఆహారానికి ప్రాధాన్యత నివ్వాలని, వీలైనంతవరకు మంచినీళ్లను తరుచుగా తీసుకొని వేసవి ఉపశమనం పొందాలన్నారు. వృద్ధులు, పిల్లలలు, గర్భిణీలు, బాటసారులు, వాహన చోదకులు, రోజువారీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జుహిత్ నందన్ కృష్ణ ట్రస్ట్ సభ్యులు, జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ కార్యదర్శి సుదర్శన్, కోశాధికారి వెంకటేష్, ఉపాధ్యక్ష్యురాలు షర్మిలతోపాటు ఇతర సభ్యుల సహకారంతో, ముఖ్యముగా దాతల సహాయంతో మజ్జిక పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ సభ్యుల బృందం, జుహిత్ నందన్ కృష్ణ ట్రస్ట్ సభ్యులు, లైన్స్ క్లబ్ మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం శివతేజ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెమ్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** రాగోలు జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా వైద్య సేవలందించారు. 7,8 వార్డుల్లో పేద ప్రజలకు సేవలందించాలని ఆ వార్డు ఇన్‌చార్జి రంగాల శ్రీనివాసరెడ్డి వినతి మేరకు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ షేక్ సదాఫ్, రమేశ్, గోవింద్, జగదీష్, సంతోష్ పాల్గొన్నారు.

# మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో సిక్కోలు హవా

**- అభినందించిన ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, మే 14(వార్త):** ఈనెల 12వ తేదీన కదిరిలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో సిక్కోలు హవా కొనసాగడం ఆనందంగా ఉందని, విజేతలకు ప్రత్యేక అభినందలని ఎమ్మెల్యే గొండు శంకర్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరి విజయం శ్రీకాకుళం జిల్లాలో ఉండే యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని, శ్రీకాకుళంకి చెందిన వి.విజయకుమార్ స్టార్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తూ అవసరమైనప్పుడు ఆయనే రంగంలోకి దిగడం హర్షణీయమన్నారు. 80కేజీల కేటగిరీలో విజయ్ కుమార్ మూడవ స్థానం, హరిపురంకి చెందిన కొండా అవినాష్ 60 కేజీల కేటగిరిలో రెండవ స్థానం దక్కించుకుని సిక్కోలు కీర్తిని ఇనుమడింపజేశారని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, క్రీడాకారులను సిద్ధం చేసి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో వినిపించేలా ప్రతిభ చూపాలన్నారు.

అభినందించిన వారిలో ది ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ చీఫ్ వెటరన్ బడానా దేవ భూషణ్ , వాడపల్లి శ్రీనివాసరావు, అధ్యక్షులు స్వామి రమేష్ రాజ్ కుమార్, అశోక్ జనార్దన్, మనోహర్, ఈశ్వర్, శ్రీకాకుళం బాడీబిల్డింగ్ అసోసియేషన్ కె.గౌరీశంకర్, గోపాల్ ఫిట్నెస్ జిమ్ గోపాల్, సీనియర్ బాడీ బిల్డర్ బలగ ప్రసాద్, నేషనల్ రిఫరీ సూరిబాబు తదితరులు ఉన్నారు.



## సీబీఎస్ఈ ఫలితాల్లో జ్ఞానభారతి ప్రతిభ

**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** సి బి ఎస్ ఈ 10 మరియు 12వ తరగతి పరీక్షా ఫలితాలలో జ్ఞాన భారతి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. తమ సత్తాను చాటారు. శతశాతం ఫలితాలను సాధించారు. 12వ తరగతి బైపిసి విద్యార్థిని సి పి మౌనిక 500 మార్కులు విధానం 371 మార్కులు సాధించి74.2 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. 345 మార్కులతో లిషిత రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచింది. 16 మంది విద్యార్థులు 60% పైబడి మార్కులు సాధించారు. ఆరుగురు విద్యార్థులు 55 శాతం నుంచి 60 శాతం వరకు మార్కులను సాధించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కొర్రాయి అవినాష్ 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించారు. కార్యక్రమంలోపాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ఐ బి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే.. అధికారులూ.. పట్టించుకోండయ్యా!



**సరుబుజ్జిలి, మే 14(వార్త):** సరుబుజ్జిలిలోని హాస్పిటల్‌కి వెళ్లే దారికి ఏళ్ల తరబడి మరమ్మతులు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వానలకు మరీ అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువును తలపిస్తోంది. దీంతో రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లో పడి వాహనదారులు, పేషెంట్‌లు ప్రమాదాల బారినపడుతున్నారు. కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు. మండలంలోని హాస్పిటల్ వరకు వెళ్లే దారి గుంతలుపడి ప్రయాణించడానికి వీలులేకుండా తయారైంది.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గేదెల రవికి గౌహతీ ఐఐటీ గౌరవ డాక్టరేట్



**శ్రీకాకుళం, మే 14(వార్త):** ఎచ్చెర్లలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్‌గా సేవలు అందిస్తున్న గేదెల రవి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఒకటైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతీ నుంచి డాక్టరేట్ పొందారు. ఆయన ఈ పరిశోధనను బయోసైన్సెస్ అండ్ బయోఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ వెంకట దాసు వీరంకి మరియు ప్రొఫెసర్ కన్నన్ పాక్షిరాజన్ గారి సంయుక్త పర్యవేక్షణలో పూర్తి చేశారు. రవిని డైరెక్టర్ ప్రొఫెసర్ కె వి డి జి బాలాజీ గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామకృష్ణ, అకడెమిక్ డీన్ శివ రామకృష్ణ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బయోసైన్స్ డా. శివ ప్రవీణ అభినందించారు.



## రైతులకు నవ ధాన్యాలపై అవగాహన

**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** పాయితారి (సైదాలపుట్టుగ)గ్రామం లో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నవధాన్యాలు పై వ్యవసాయ అధికారి భార్గవి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూపచ్చిరొట్ట ఎరువులతొ మరో 10 నుండి 15 రకాల విత్తనాలు కలిపి ఎకరానికి 12 కిలోల చప్పున జల్లుకుంటే భూమికి అనేక రకమైన పోషకాలు అందుతాయని భూమి సారారవంతంగా మారి అదిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి దీక్షిత్, వెంకటేష్, ప్రకృతి వ్యవసాయ శిబ్బంది తులసయ్య, చిట్టిబాబు, కుమారి, కృష్ణవేణి సంఘ సభ్యులు,రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రిమ్స్ సూపరింటెండెంట్‌గా డా.సి.అమూల్య బాధ్యతల స్వీకరణ



**శ్రీకాకుళం, మే 14(వార్త):** సేవలే గుర్తింపు నిస్తాయని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా సి. అమూల్య అన్నారు. బుధవారం ఆమె పదోన్నతిపై శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిరించారు. ఈమె మెడికల్ కాలేజి, విశాఖపట్నం లో ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, గైనిక్ నుంచి పదోన్నతిపై వచ్చారు.

## ఉపాధి వేతనదారుడు అప్పన్నకు పాముకాటు



**మెళియాపుట్టి, మే 14(వార్త):** ఉపాధి హామీ పథకంలో ఎప్పటిలాగే గ్రామంలో తను పని చేసుకుంటున్న క్రమంలో వ్యక్తి పాము కాటుకు గురైన సంఘటన మెలియాపుట్టి మండలంలో బుధవారం నాడు చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మెళియాపుట్టి మండలంలో గల చాపర గ్రామంలో మహేంద్ర తనయ నది పరివాహక ప్రాంతంలో ఉపాధి హామీ పథకంలో వరద కట్ట పనులు చేస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన డోల అప్పుడు (అవధులు) అనే వ్యక్తి బుధవారం నాడు పాముకాటుకు గురయ్యారు. వెంటనే క్షేత్ర సహాయకుడు సింహాచలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పాము కాటుకు గురైన అప్పుడుకి తీసుకొని వెళ్లడంతో పిహెచ్సిలో పాముకాటుకు గురైన వ్యక్తికి సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. అనంతరం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రమాదం ఏమీ లేదని వైద్యులు తెలిపినట్లుగా క్షేత్ర సహాయకులు సింహాచలం తెలిపారు.

## పోటీతత్వంతోనే ఉన్నత శిఖరాలు

**మందస, మే 14(వార్త):** పోటీతత్వంతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని మందస పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయాధికారిణి జె. విజయలక్ష్మి అన్నారు. గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్, క్యారం బోర్డ్, లెమన్ స్పూను తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అసవరమన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహించిన ఈ పోటీలను నిర్వహిస్తున్నామని విజయలక్ష్మి చెప్పారు. విద్యార్థులు ఆటలు ఆడాలని, దీంతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. చిన్ననాటి నుంచే ప్రతీ ఒక్కరిలో పోటీతత్వం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయం గ్రంథాలయాధి కారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.



# 21న రణస్థలంలో భారీ జాబ్ మేళా



**ఎచ్చెర్ల, మే 14(వార్త):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21న రణస్థలం ఎన్.ఈ.ఆర్ స్కూల్ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎచ్చర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు తెలిపారు. బుధవారం ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళాపై రూపొందించిన పోస్టర్‌ను జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ప్రైవేట్ రంగ సంస్థలు కలసి నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తున్నదన్నారు. ఉదయం 9 గంటలకు మేళా ప్రారంభమవుతుందన్నారు. దాదాపు 21 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్న ఈ మేళాలో 835 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. టీఏఓ డిజిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దివిస్, ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇసుజు మోటార్స్, డైకిన్ తదితర ప్రముఖ సంస్థలు మేళాలో పాల్గొననున్నాయని చెప్పారు. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ చదివిన 18-30 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వెబ్‌సైట్ naipunyam.ap.gov.inద్వారా అభ్యర్థులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిఫరెన్స్ నంబర్‌తో పాటు రెజ్యూమే, ఆధార్, ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8317652552, 8332039243 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

# పౌర రక్షణ వలంటీర్లుగా నమోదు కండి

**-యువతకు డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ ఉజ్వల్**

**శ్రీకాకుళం, మే 14(వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా యువతను మై భారత్ పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదు కమ్మని పిలుపునిస్తుంది. నమోదు కాబడిన యువత జాతీయ ప్రయోజనాలలో ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు, సంక్షోభ సమయాల్లో కీలక పాత్ర పోషించడానికి సాధికారతను కల్పించడం జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె వెంకట్ ఉజ్వల్ తెలిపారు. ఈ సమిష్టి ప్రయత్నంలో భాగంగా పకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతరత్రా ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలన పట్ల పూర్తి అవగాహన కల్పించే శిక్షణను పొంది, తదనుగుణంగా ప్రతిస్పందించే స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్ణయించడం ఈ చొరవ లక్ష్యమని నెహ్రూ యువకేంద్ర డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉద్భవిస్తున్న భద్రతా సమస్యలు దృష్ట్యా, బలమైన కమ్యూనిటీ అధారిత ప్రతిస్పందన కోసం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పెరుగుతున్నదని, విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతు ఇవ్వడం, పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయములో కీలక పాత్ర పోసిస్తారని తెలిపారు. వీరికి రెస్క్యూ ఆపరేషన్, తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స, అత్యవసర సంరక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్, జన సమూహ నియంత్రణ, ప్రజా భద్రత, విపత్తు ప్రతిస్పందన, పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉంటాయని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రకటనను విడుదల చేస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె వెంకట్ ఉజ్వల్ తెలిపారు. సన్నద్ధమైన శిక్షణ పొందిన పౌర దళం యొక్క ప్రాముఖ్యత గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉందని, ఈ జాతీయ మిషన్ కు తోడ్పడటానికి మై భారత్ కట్టుబడి ఉందని ఈ నమోదు ప్రక్రియలో 18 సంవత్సరాల నిండిన 30 సంవత్సరాలలోపు వారైన యువత భాగస్వామ్యం కావాలని కె వెంకట్ ఉజ్వల్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం శ్రీకాకుళం పాలకొండ రోడ్ (శివాలయం దగ్గర) ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రహరీ గోడ ప్రక్కన ఉన్న నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం పని వేళలో వచ్చి పొందవచ్చునని ఆయన సూచించారు. మై భారత్ దాని యువ స్వచ్ఛంద సేవకుల యొక్క డైనమిక్ నెట్ వర్క్ ను, ఇతర ఉత్సాహభరితమైన యువ పౌరులను - మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నదని కె వెంకట్ ఉజ్వల్ తెలిపారు. ఇప్పటికే ఉన్న మై భారత్ వాలంటీర్లు, ఈ హోదాలో దేశానికి సేవ చేయాలనుకునే కొత్త వ్యక్తులు ఇద్దరూ చేరవచ్చునని తెలిపారు. ఈచొరవ యువతలో పౌర బాధ్యతను, క్రమశిక్షణ యొక్క బలమైన భావాన్ని పెంపొందించడమే కాకుండా, క్లిష్టమైన పరిస్థితుల్లో వేగంగా పనిచేయడానికి ఆచరణాత్మక ప్రాణాలను రక్షించే నైపుణ్యాలు, శిక్షతో వారిని సన్నద్ధం చేస్తుందని డిప్యూటీ డైరెక్టర్ కె వెంకట్ ఉజ్వల్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనదని అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుందని అన్నారు. వెబ్సైట్ https://mybharat.govt.in లో యువత ముందుకు వచ్చి ఈ జాతీయ లక్ష్యం కోసం ఆసక్తి గల యువత ప్రజలందరినీ సమీకరించాలని ఇది స్పష్టమైన పిలుపుకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె వెంకట్ తెలిపారు.

చరవాణి (మొబైల్) నెంబర్లు 99102 20993, 63954 67609 లలో కూడ సంప్రదించి సంబంధిత వివరాల్లో పొందవచ్చునని తెలిపారు.

# అధ్వానంగా నౌపడ బజారు వీధి



**సంతబొమ్మాళి, మే 14(వార్త):** మండలంలో నౌపడ గ్రామం బజార్ వీధిలో భరించరాని దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి కాలువలలో పారాల్సిన మురికి నీరు వీధి రోడ్లపైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతుంది. మరికొన్ని వీధి కూడలి లలో చెత్తంతా చేరడంతో రాకపోకలు సాగించేందుకు పాదాచారులు వాహనదారులు ముక్కులు మూసుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. చెత్త మూలంగా దోమలు ఈగలు వృద్ధి చెంది ఇళ్లల్లోకి ప్రవేశిస్తుండడంతో ఎక్కడ అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలుతాయోనని ప్రజలు బీతిల్లుతున్నారు.

బజారు వీధిలో మురికి కాలువల సమస్య ఎప్పటినుంచో వెంటాడుతుందని, చిన్నపాటి వర్షానికే ఇబ్బందులు తప్పడం లేదని వీధివాసులు వాపోతున్నారు. డ్రైనేజిలలో పూడిక తీత పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో మురుగు నీరంతా బజారు వీధి రోడ్లపై పొర్లుతుంది. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# తెలుగుదేశం గ్రామ కమిటీల నియామకాలు



**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** తెలుగుదేశం గ్రామ కమిటీల నియామకాలు కొనసాగుతున్నాయి. ముచ్చింధర అధ్యక్షుడు గానీలాపు పితంబర్ రెడ్డి, కేదారి పురం అధ్యక్షుడుగా కున ఎర్రయ్య రెడ్డి,టి బరంపురం కొయ్య చిన్న, బిర్లాంగి నకు దుపాన సూర్యనారాయణ రెడ్డి, మండపల్లి మెరుగు పరమేశ్వర , బాలకృష్ణ పురం కోట యశోద శంకర్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో దక్కాత శ్రీనివాస్ రెడ్డి లోపింటి పద్మనాభం, కామేశ్వర రావు,సహదేవ్ రెడ్డి, బాబ్జి, లోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.

**సరుబుజ్జిలి, మే 14(వార్త):** రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నియోజకవర్గం రాష్ట్ర స్థాయి లో అన్ని కమిటీ లు ఈ నెల కడపలో జరగబోయే మహానాడు లోపు అన్ని కమిటీ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నాయకులు కు ఆదేశించారు

దీంతో తెలికిపెంట పంచాయతీ లో గ్రామం కమిటీ అధ్యక్షులు నందివాడ క్రిష్ణా రావు నియమించారు, టాంకాల శంకర్ హరి చిన్నాల శ్యామ్ గోల్లంగి నీలివేణి కొర్ను రామారావు, డిసిసిబి చైర్మన్ శివ్వల సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## టీడీపీ మందస కమిటీ ఏర్పాటు

**మందస, మే 14(వార్త):** మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ మందసకు సంబంధించి తెలుగు దేశం పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన ఆధ్వర్యంలో జరిగింది. మందస పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గార కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా కొర్నాన నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. అధికారికంగా మండల పార్టీ అధ్యక్షుడు బావను దుర్యోధన ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన గార కృష్ణారావు, కొర్నాన నాగేశ్వరరావు పలువురు అభినందించారు.



# నేటి యువతకు మురళీనాయక్ ఆదర్శం

### * శర్వాని విద్యాలయ వ్యవస్థాపకులు అంధవరపు. సూరిబాబు

**(శ్రీకాకుళం, మే 15 (వార్త):** నేటి యువతకు మురళీనాయక్ ఆదర్శం కావాలని, శర్వాని విద్యాలయ వ్యవస్థాపకులు అంధవరపు. సూరిబాబు బుధవారం అన్నారు. అరసవిల్లిలోని శ్రీసాయి ఐటిఐలో బుధవారం సెట్ శ్రీ, డిజైరబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్యర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా టెక్కలి ఐతం కాలేజీ ప్రొఫెసర్ డా. డి.విష్ణుమూర్తి, సెట్శ్రీ సిఈఓ బి.ప్రసాదరావు, సూపరింటెండెంట్ ఎల్.రేఖ, డిజైరబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఏడి కె. కవిత, ఎ.ఎస్.ఐ.కె. రేణుక ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు, దుష్ప్రభావాలు, ఉమెన్ ట్రాఫికింగ్, చట్టపరమైన అంశాలు, వ్యక్తిత్వవికాసం, కెరీర్ గైడ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిధిగా విచ్చేసిన శర్వాని విద్యాలయ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ అవశ్యకతను, సమాజంలో పాటించాల్సిన విలువలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల పహల్గాం ఉగ్రదాడులకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో అసువులు బాసిన తెలుగు జనాను ముదావత్. మురళి నాయక్ చిత్రపటానికి పూలనూల వేసి నివాళులర్పించారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కాళ్ళతాండ గ్రామనికి చెందిన మురళీ నాయక్ దీక్షతో సైన్యంలో చేరారని, దేశ సేవలో అమరులయ్యారని సూరిబాబు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ రెండు నిమిసాలు అందరూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి ఐటిఐ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రతినిధి ఎస్.ప్రియదర్శిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## చెరువును తలపిస్తున్న రహదారి

**కొత్తూరు, మే 14 (వార్త):** మండల కేంద్రంలోని పాలకొండ – హడ్డుబంగి రహదారిలో త్రినాధ స్వామి ఆలయానికి ఆనుకుని ఉన్న రహదారిలో వర్షం పడితే చాలు ఆ రహదారి చెరువును తలపిస్తుంది. చిన్న వర్షం పడినా కూడా నీరు రోడ్డు పై నిల్వ ఉండిపోతుంది. వర్షపు నీరు పోయే మార్గం లేకపోవడం రోడ్డుపై నీరు ఉండిపోయి రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో వాహన చోదకులు గోతులు కనబడక ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును కొంతమేర ఎత్తు చేస్తే ఇబ్బంది ఉండదు అని స్థానిక ప్రజలు ఈ సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కుట్టు శిక్షణతో ఆర్థిక స్వావలంబన



**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకందిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తో ఆర్థిక స్వావలంబన సాధించ వచ్చు అని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ అన్నారు. స్థానిక వైస్సార్ కల్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు కమిషనర్ రమేశ్ నందికి జాని దక్కాత ఢిల్లీ రావు,శ్రీనివాస్ రెడ్డి, లోపింటి పద్మనాభం, ఆసి లీలా రాణి, శాసన శేఖర్, కాళ్ల దిలీప్,మెరుగు సూర్యనారాయణ రెడ్డి, కాళ్ల జయదేవ్, బాబ్జి,సహదేవ్ రెడ్డి,పత్రి తవిటయ్య, కొండ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సంకల్పంతోనే సింధూర జలసిరి సాధ్యం

**-ఈ పథకం పవన్ కళ్యాణ్, కలెక్టర్‌కు అంకితం**

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, మే 14(వార్త):** ప్రజా సంకల్పంతోనే సింధూర జలసరి సాధ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సింధూరి జలసిరి ( జల జీవన్ పథకం) కాశీ బుగ్గ అక్కుపల్లి జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన మంచి పథకాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్నే నాకు ఆదర్శమని, గెడ్డం దీక్ష చేసి ఆనాడు ఆఫ్షోర్ పథకానికి 400 కోట్లు ఇప్పించిన ఘనత ఆయనకి దక్కిందన్నారు. ఆ ప్రేరణతోనే జలసిరి పథకానికి శ్రీకర చుట్టి విజయవంతమయ్యిందన్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గౌత కుటుంబం ఏం చేసిందని అడుగుతున్నారే అందుకు సమాధానం జలసిరి పథకం ప్రారంభించుకున్నామని చెప్పారు. గత 30 ఏళ్లుగా మంచి ప్రాజెక్టు పలాస కాసేపు కు రాకుండా పోయిందని, అలాంటిది తాను చేసి చూపించానని ఆమే పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురం వచ్చినప్పుడు ఆ సమీక్ష సమావేశంలో తనకేం కావాలని అడిగారని, అందుకు పలాస ప్రాంతానికి నీటి సౌకర్యం కల్పించాలని కోరడంతో అధికారులు అడ్డం పెట్టారని, అయినప్పటికీ జిల్లా కలెక్టర్ తాను ఉన్నానని మాటిస్తూ జలసిరి పథకం ప్రారంభం ఘనత జిల్లా కలెక్టర్ దినకర్ పుండేకర్ కి ఈరోజు దక్కుతుందని చెప్పారు. పలాస జిల్లా కలెక్టర్కు రుణపడి ఉంటారని చెప్పారు. చంద్రబాబు చెప్పిన తరువాత ఆరు కోట్లు కట్టాలని అధికారులు అడిగితే 6 కోట్ల కాదు కదా ఆరు రూపాయలు కట్టేది లేదని తాను అధికారులను ఒప్పించి ప్రారంభించడం జరిగిందని వెల్లడించారు, ఇందుకు పూర్తి సహకారం డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ సహకారంతోనే ఈ పథకం ప్రారంభమైంది అని చెప్పారు. ఈ పథకానికి సహకరించిన పవన్ కళ్యాణ్‌కు, జిల్లా కలెక్టర్కు ప్రత్యేక అభినందనలు చెప్పారు

**ఎమ్మెల్యేను నడిపించడంలో కొన్ని పొరపాట్లు : శివాజీ**

ఈ సందర్భంగా మాజీ మంత్రి శివాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలుపు కోసం ముఖ్య నాయకులు అహర్నిశల కృషి చేశారని, అయినప్పటికీ ఎమ్మెల్యేను నడిపించడంలో చిన్న పొరపాటు జరుగుతున్నాయని, వాటిని సరిదిద్దేందుకు తాను సమావేశాల్లో పాల్గొనడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, స్థానిక కౌన్సిలర్ డి ఆనంద్, కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, గూరిటి సూర్యనారాయణ, పి సి ఎం అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, టిడిపి నాయకులు లోడగల కామేశ్వం రావు, బిజెపి కన్వీనర్ రామానంద స్వామి, జనసేన నాయకులు కె కృష్ణారావు, సంతోష్ పండ, కూటం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సోనావాల్‌తో రామ్మోహన్‌నాయుడు భేటీ



**శ్రీకాకుళం, మే 14(వార్త):** కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌ను మంగళవారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పరిశ్రమలు, మౌలిక సదుపాయాల విభాగానికి చెందిన ప్రధాన కార్యదర్శి కూడా ఆయనతో పాటు ఉన్నారు. జిల్లాలో నౌకాశ్రయం, ఓడరేవు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. లాజిస్టిక్స్ హబ్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న దిశగా ఉప్పు భూముల వినియోగాన్ని గుర్తించి వాటిని ఆప్టిమైజ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 974 కిలోమీటర్ల దీర్ఘ తీరరేఖతో పాటు 42 లక్షలకు పైగా శక్తివంతమైన మత్స్యకార సమాజం ఉన్న ఏపీ, దేశ సముద్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఓడరేవుల అభివృద్ధి ద్వారా సముద్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు, మెరైన్ ఇన్నోవేషన్‌కు ఏపీ కేంద్ర బిందువిగా మారేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం



**పలాస, మే 14(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ రామా సేవా సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు గ్రామస్థాయి ప్రతిభా అవార్డులు ప్రదానోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అక్కుపల్లి గ్రామం నుంచి 23 మంది విద్యార్థులు హాజరు కాగా, ఇప్పిలి హర్షిత 580 మార్కులతో ప్రథమ స్థానం, జోగి భావాని 574 మార్కులతో ద్వితీయ స్థానం, మోస ఛార్మి 567 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. హర్షితకు షీల్డ్, 5000 రూపాయలు బహుమతిని రిటైర్డ్ ఆయిల్ ఇండియా ఉద్యోగి కాస సోమ శేఖర్ బహుకరించారు. భవాని కు షీల్డ్, 3000 రూపాయలు బహుమతిని మాజీ ఉప సర్పంచ్ సింగుపల్లి బాలకృష్ణ బహుకరించారు. ఛార్మికి షీల్డ్, 2000 రూపాయల బహుమతిని మాజీ ఆర్మీ జవాన్ లండ మురళీ అందించారు. ఈ సందర్భంగా శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద రావు మాట్లాడుతూ గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్య పట్ల గ్రామ సంఘాలు ప్రోత్సాహం అందించాలని, తద్వారా విద్యార్థులలో పోటీతత్వం పెరిగి మరింతగా చదువుల్లో రాణిస్తారన్నారు. కార్యక్రమంలో శ్రీ రామా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అర్జాల ఈశ్వరరావు, కోశాధికారి కాస చలపతి, ఉప కార్యదర్శి సింగుపల్లి జగన్నాధం మాజీ ఎంపీటీసీ బర్రి భూపతి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ సింగుపల్లి బాలకృష్ణ సంఘం సభ్యులు అర్జాల జేజేరావు,సూరాడ లోకనాదం,జామి అనిల్ కుమార్, మడ్డు మురళీ , కోడ రాజేశ్వరరావు, మడ్డు జైశంకర్, సింగుపల్లి బాలక్రిష్ణ టైలర్, మోస కుమార్, మైలపల్లి జనార్ధన, మడ్డు మాలయ్య , గండుపల్లి మహేష్, మడ్డు వాసుదేవ్ , విద్యార్థులు తల్లి దండ్రులు ఇప్పిలి వెంకటరావు, జోగి నారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి రారు.. వెళ్లిపోతారు!

**-ఇదీ సరుబుజ్జిలి మండల విద్యా శాఖ కార్యాలయం సిబ్బంది తీరు**

**-ఉదయం పదకొండు గంటలకు కూడా తెరుచుకోని వైనం**

**సరుబుజ్జిలి, మే 14(వార్త):** సరుబుజ్జిలి మండల విద్యాశాఖ కార్యాలయంలో పని జరగాలంటే చెప్పులు జతలు కొని పెట్టుకోవలిసిందే. అధికారులుకు గాని అక్కడ పనిచేసే సిబ్బందికి కానీ సమయపాలన ఉండదు. బుధవారం ఉదయం పదకొండు గంటలకు కూడా కార్యాలయం తెరవక పోవటం వారి బాధ్యతా రహిత్యానికి నిదర్శనం. ఎంఈవోలు బాలరాజు, శ్రీనివాస్ ఎప్పుడూ అందుబాటులో వుండరు. సరుబుజ్జిలి, షలంత్రి, పురుషోత్తపురం పాఠశాలలో రిజిస్టర్ లో ఉన్న విద్యార్థులు ఎప్పుడు పాఠశాలలో అందుబాటులో వుండరు. విద్యార్థులు ఎక్కడో విజయవాడ, హైదరాబాద్ కార్పొరేట్ పాఠశాలలో చదువుతుంటారు. కానీ వాళ్ళ పేర్లు ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో ఉంటాయి. అది మన ఎంఈవోల నిర్వాకం. గత ప్రభుత్వంలో పలుమార్లు ప్రశ్నించ్చిన మార్పు లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.






## జియో ట్యాగింగ్‌లో తప్పిదాలు చేయొద్దు

**మెళియాపుట్టి, మే 14(వార్త):** పనిలో ఒత్తిడిలో దృశ్య జియో టాగింగ్ లో ఏ ఒక్కరు కూడా ఎటువంటి తప్పిదాలు చేయవద్దని ఉపాధి హామీ పథకం జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ అధికారి సుగుణాకర్ రావు అన్నారు. బుధవారం నాడు ఆయన మెలియాపుట్టి మండలంలో గల గోకర్ణపురం గ్రామంలోనున్న ఫారం పాండును పరిశీలించారు. అనంతరం మెలియాపుట్టి మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయం వద్ద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాన్ని పరిశీలించారు. స్థానికంగా సిబ్బందితో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియో టాగింగ్ చేసే చోటే పనులు నిర్వహించాలని, ప్రతి పనికి మూడుసార్లు జియో ట్యాగ్ చేయాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి ఒక ఆర్థిక సంవత్సరానికి సరిపడా సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సిద్ధం చేసుకోవాలని, ఏ గ్రామంలో కూడా పనులు లేకుండా ఉండకూడదని అనేక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తోపాటు శ్రీకాకుళం జిఐఎస్ అధికారిని శోభ, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

## 16న పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**మందస, మే 14(వార్త):** మందస మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ కు అంతరాయం ఈ నెల 16న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు, మందస ఏఈ ఎల్.యోగి చెప్పారు. 16న శుక్రవారం కొత్త పోల్స్, యూజీ కేబుల్ నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు మందస మండలంలోని 11కేవీ అంబుగాం ఫీడర్ పరిధిలో ఉండే గ్రామాలు మఖరజోల, అంబుగాం, కుంటికోట, వీరగున్నమ్మపురం, మధ్య, పిడిమందస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు గమనించాలని వారు కోరారు.

## టిడ్కో లబ్ధిదారులు అకౌంట్లో నగదు జమ



**పలాస, మే 14(వార్త) :** టిడ్కో ఇండ్ల రానీ లబ్ధిదారులు అకౌంట్లో విడతల వారీగా జమ చేయబడతాయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు.పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం జరిగిన అర్బన్ హౌసింగ్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సమస్యలకు సంబంధించి ముఖ్యంగా టిడ్కో ఇండ్ల డిపాజిట్ మొత్తం నకు సంబంధించిమొత్తం 8 వినతులు రాగా వాటిని పరిష్కరించడానికి కమిషనర్ సంబంధిత శాఖను ఆదేశించారు. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ డిపాజిట్ మొత్తము వారి వారి లబ్ధిదారుల అకౌంట్లకు త్వరలో జమ చేయబడుతుందని తెలియజేశారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో రోజువారి శానిటేషన్ పరిశీలనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వారు కాశీబుగ్గ 17వ వార్డు తిలక్ నగర్లో రోడ్డు స్వీపింగును పరిశీలించి, 13వ వార్డు ఓల్డ్ బస్టాండ్ లో గార్బేజ్ ను క్లియర్ చేయించారు. తదనంతరం 15వ వార్డు నెహ్రూ నగర్ లో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. తదుపరి 16వ వార్డు శ్రీనివాస నగర్ లో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ప్రక్రియను చెక్ చేయడం జరిగింది. కాశీబుగ్గ విజయ నారాయణ హాస్పిటల్ వద్ద బ్లాక్డ్ మేజర్ డ్రైన్ ను క్లియర్ చేయించడం జరిగింది. 4వ వార్డు పద్మనాభపురం కాలనీ అక్కుపల్లి రోడ్డు వద్ద బ్లాక్డ్ మేజర్ డ్రైన్ ను పారిశుధ్య సిబ్బందితో క్లియర్ చేయించారు.

## మహిళను ఆదుకున్న 108 సిబ్బంది



**మందస, మే 14(వార్త):** మందస 108 అంబులెన్స్ సిబ్బంది ఓ నిండు ప్రాణాన్ని కాపాడారు. మందస మండలంలోని సింగుపురం గ్రామానికి చెందిన రాయవలస. భారతి, 24సం, పురిటినొప్పులతో బాధ పడుతూ ఉండగా వారి బంధువులు 108 సమాచారం అందించారు. ఈఎంటీ ఉప్పాడ గోపాల కృష్ణ, పైలట్ ఎస్.రాజేంద్ర ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారతిని ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గం మధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావటంతో ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ ఎస్.రాజేంద్ర ప్రసాద్ సుఖప్రసవం చేయగా, పండంటి ఆడ శిశువుకి జన్మనిచ్చింది. అనంతరం భారతిని మందస మండలంలోని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. ఎంతో సాహసంతో గర్భిణీకి ప్రసవం చేసి, తల్లీ, బిడ్డను కాపాడిన ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ ఎస్.రాజేంద్ర ప్రసాద్ కు భారతి కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546